# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083



సోమవారం | MONDAY | 22.09.2025

కరీంనగర్ | KARIMNAGAR | పేజీలు : 4 | pages : 4

సంపుటి :1 || సంచిక :21 || ధర : 4.00

పాడ్యమి

సోమవారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM


## కూల్ డ్రింక్ అనుకుని యాసిడ్ తాగిన వ్యాపారి



ఇంటర్నెట్ డెస్క్: కూల్ డ్రింక్ అనుకుని పొరపాటున యాసిడ్ తాగి ఓ చిరు వ్యాపారి మృతి చెందిన ఘటన నగరంలోని రహ్మత్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఒడిశాకు చెందిన సుశాంత్ సాహూ (43) తన భార్య సుమిత్రతో కలిసి స్థానికంగా ఉంటున్నాడు. రహ్మత్ నగర్ చౌరస్తాలో ఓ చిన్న టీస్టాల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడి భార్య టీచర్

ఇటీవల సుమిత్ర బాత్రూమ్ శుభ్రం చేసేందుకు మార్కెట్ నుంచి యాసిడ్‌ను కొనుగోలు చేసింది. ఇంట్లో ఖాళీగా ఉన్న కూల్ డ్రింక్ బాటిల్స్‌లో యాసిడ్‌ను నింపి కిచెన్‌లో పెట్టింది. కాగా, ఈ నెల 19న సాహూ తన కుమార్తెను స్కూల్ నుంచి తీసుకొచ్చాడు. భోజనం అనంతరం, అతడు వంటగదిలోకి వెళ్లి కూల్ డ్రింక్ బాటిల్‌లోని యాసిడ్‌ను పొరపాటున తాగి కింద పడిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ప్రభుత్వం విఫలం

### మాజీ మంత్రి హరీష్ రావు



మేకార్తి దినపత్రిక,హైదరాబాద్:

సికింద్రాబాద్ కస్తూర్బానగర్‌లో వరద ముంపునకు గురైన 1,500 కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎంరేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నాలాలు క్లీన్ చేయటం లేదని విమర్శించారు. నగరంలో 7,8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు.


ప్రభుత్వం విఫలమైంది..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారని తెలిపారు. నగరంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. గుంతలు పూడ్చే తెలివి లేదుగాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముందు సిటీలో నాలాలు, రోడ్లు బాగు చేయాలంటూ హితవు పలికారు. పోర్టు సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు.

ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..?

కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదట.. ఇంతకంటే బరితెగింపు మాటలు ఉంటాయా..? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తాము పార్టీ మారినట్లు ట్విట్టర్‌లో పెట్టుకున్నారని గుర్తు చేశారు. పది మందిని పార్టీలో చేర్చుకున్నామని పీసీసీ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని కండువా కప్పుకున్నంత మాత్రాన పార్టీ మారినట్టు కాదని సీఎం సిగ్గు లేకుండా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలకు సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ వచ్చిందని, పండుగ పూట వీధి దీపాలైనా వెలిగేటట్టు చూడాలని హరీష్ రావు కోరారు. లోకల్ బాడీ ఎలక్షన్ పెట్టే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదని ఆరోపించారు. మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ ఇది రేవంత్ పాలన అని ఎద్దేవా చేశారు. పండగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చూడాలని కోరారు. వరదల్లో మునిగిపోయిన పంట పొలాలకు పరిహారం అందించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఆంక్షలకు భయపడను



మేకార్తి దినపత్రిక, సిద్దిపేట, సెప్టెంబరు 21: మనం తెలంగాణ వాళ్లమని.. ఎవరి ఆంక్షలకు భయపడేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత (%ఖుజత్ష్రు%) పేర్కొన్నారు. ఎవరికీ ఈ అడ్డా జాగీరు కాదని చెప్పుకొచ్చారు. ఈ నా జన్మభూమి భవిష్యత్తులో కర్మ భూమి కావచ్చని పేర్కొన్నారు. సిద్దిపేట రావాలంటే కొందరు ఇదేదో ప్రైవేట్ ప్రాపర్టీగా, కేజీఎఫ్ అడ్డాగా భావిస్తున్నారని తెలిపారు. చింతమడక కేసీఆర్‌ను కన్న గడ్డ అని.. ఇక్కడ ఎవరి ఆంక్షలు చెల్లవని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీష్‌రావు అడ్డా నుంచి కవిత సంచలన కామెంట్స్ చేశారు.

ఆదివారం సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. రామాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు బతుకమ్మను తీసుకొచ్చి మైదానంలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు కవిత. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు కవిత.

తెలంగాణ రాష్ట్రం వస్తుందన్న నమ్మకం ఎవరికీ లేని నాడు గులాబీ జెండాతోపాటు ముందుకు కేసీఆర్ సాగారని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి బాటలు వేసింది చింతమడక అని ఉద్ఘాటించారు. ఈ గడ్డ నుంచి ఒక ఉద్యమం పుట్టిందని, దాని నుంచి దేశ చరిత్ర మారిందని నొక్కిచెప్పారు. ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితిలో తాను చింతమడకకి వచ్చానని తెలిపారు. చింతమడక నేర్పిన సంప్రదాయం, ధైర్యంతో తెలంగాణ అంతా తిరిగి బతుకమ్మ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటానని కవిత ఉద్ఘాటించారు.

# వేయి స్తంభాల ఆలయంలో

## బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం



**హాజరైన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమారం**

**మంత్రులు కొండా సురేఖ, పీతక్క, జూపల్లి,పొంగులేటి**

మేకార్తి దినపత్రిక, వరంగల్ :

వరంగల్ వెయ్యి స్తంభాల ఆలయంలో బతుకమ్మ సంబరాలు ఇవాళ(ఆదివారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించారు. పూల జాతరకు భారీగా మహిళలు తరలివచ్చారు. బతుకమ్మ సంబరాల నేపథ్యంలో అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.

ప్రకృతి పండగ బతుకమ్మని.. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కోరుకుంటున్నాని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహిళలు దీవించాలని ఆయన ఆకాంక్షించారు.

తెలంగాణ ఉద్యమంలో అందరినీ ఏకం చేసింది బతుకమ్మ పండుగ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. 'గతంలో మన సంస్కృతిని గుర్తించలేదు, ధ్వంసం చేశారు. బతుకమ్మకు రెండు వందల ఏళ్ల చరిత్ర ఉంది' అని జూపల్లి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు.

ఏడాదికొకసారి వచ్చే బతుకమ్మకు చాలా చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. 'కాకతీయుల కాలం నుంచి బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నాం. చెరువులకు మొక్కుకునే ఆనవాయితీ మనది. ఆడబిడ్డలు కష్టసుఖాలు పంచుకునే సందర్భం బతుకమ్మ.మన పండుగలకు సైంటిఫిక్ రీజన్ ఉంది.పూర్వీకులు ఇచ్చిన ఆచారాలు, సంప్రదాయాలు కాపాడుకుందాం'అని సీతక్క అన్నారు.

తెలంగాణ పచ్చగా ఉండాలని మహిళలు దీవించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని మంత్రి చెప్పారు.ఈ సందర్భంగా కొండా సురేఖ 'చిత్తూ చిత్తూల బొమ్మ' అంటూ బతుకమ్మ పాట పాడగా..మంత్రి సీతక్క, ఎంపీ కావ్య, మేయర్ గుండు సుధారాణి,గద్దర్ కూతురు వెన్నెల,మహిళలు కోరస్ ఇచ్చారు.

## ఎత్తు పెంపుకు వ్యతిరేకం



సూర్యాపేట, సెప్టెంబర్ 21 :

ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపునకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకమని తెలంగాణ ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఆల్మట్టి డ్యాం పై సుప్రీంకోర్టులో కేసు నడుస్తుందని చెప్పిన ఉత్తమ్.. ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం పెంపుపై వ్యతిరేకమని వాదనలు వినిపిస్తానని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎంక్వయిరీ జరుగుతుందని, ఎంతటి వారైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తుమ్మిడి హట్టి, ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నది జలాలలో తెలంగాణకి రావాల్సిన వాటా కోసం ఏ రాష్ట్రంతోనైనా పోరాడుతామని కూడా ఉత్తమ్ తేల్చి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణానది, గోదావరి నది జలాల్లో( %+శీఖుఝుతీఅ =అజవతీ ఔఛవతీ ణఅంజూటీవ%) తెలంగాణకు రావాల్సిన వాటాలో అన్యాయం జరిగిందని ఉత్తమ్ ఆరోపించారు.

## కేఏ పాల్‌పై కేసు నమోదు



**ఆయన కార్యాలయంలో**

**పనిచేసే యువతి ఫిర్యాదు**


**పాల్ తనని వేధిస్తున్నారంటూ**

**షీ టీమ్స్‌ను ఆశ్రయించిన బాధితురాలు**

మేకార్తి దినపత్రిక, పంజాగుట్ట :

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. పాల్ తనను లైంగిక వేధింపులకు గురి చేశారంటూ ఆయన కార్యాలయంలో పని చేసే ఓ యువతి పాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉ

# హైడ్రా కూల్చివేతల్లో తీవ్ర ఉద్రిక్తత



మేకార్తి దినపత్రిక, హైదరాబాద్ :

గాజులరామారంలో ఆదివారం హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఈ కూల్చివేతల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. గాజులరామారం పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్ – 307లో కూల్చివేతలు చేపట్టారు హైడ్రా అధికారులు. గాజులరామారం పరిధిలోని దేవేంద్రనగర్, బాలయ్య నగర్,హబీబ్ నగర్ కాలనీలో కూల్చివేతలు చేపట్టింది హైడ్రా.

హబీబ్ నగర్‌లో కూల్చివేతలు చేపట్టిన సిబ్బందిపై ఎదురు దాడికి దిగారు బస్తీ వాసులు. బందోబస్తులో ఉన్న పోలీసులతో పాటు, కూల్చివేతలు చేపట్టిన హైడ్రా జేసీబీలపై రాళ్ల దాడి కురిపించారు బస్తీ వాసులు. రాళ్లదాడిలో పోలీసు అధికారితో పాటు, జేసీబీ అద్దాలు పగిలాయి. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ దాడికి కారణమైన వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. కూల్చివేతలు జరిగే ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.

కాగా, గాజులరామారంలో ఆదివారం హైడ్రా బిగ్ ఆపరేషన్ చేపట్టింది. సర్వే నెంబర్ –307లో అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేస్తుంది. భారీ పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కూల్చివేతలను అడ్డుకున్నారు స్థానికులు. స్థానికులకు, హైడ్రా అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న తమ ఇళ్లను కూల్చి వేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దేవేందర్ నగర్, బాలయ్య బస్తి, పోచమ్మ బస్తీలు వందలాది ఇళ్లను నేలమట్టం చేసింది హైడ్రా. ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలోకి తీసుకుంది హైడ్రా.

## విశ్రాంత డీఎస్పీ మరణ వాఙ్మూలం

మేకార్తి దినపత్రిక, భువనగిరి టౌన్/హైదరాబాద్, సెప్టెంబరు 21: రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవికగా, ఆధ్యాత్మికవేత్తగా సాగిన తన జీవితం ముగియబోతోందని, ఆరోగ్యం క్షీణించిందని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన విశ్రాంత డీఎస్పీ నళిని ఆవేదన వ్యక్తంచేశారు. వీలునామా/మరణ వాంగ్మూలం పేరిట సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసిన బహిరంగ లేఖ సంచలనంగా మారింది. "ఎనిమిదేళ్ల క్రితం రుమటాయిడ్ ఆర్థరైటిస్(బ్లడ్, బోన్ క్యాన్సర్) సోకగా.. హరిద్వార్‌లోని రాందేవ్ బాబా పంచకర్మ కేంద్రానికి (నిరామయం) వెళ్లి బాగుచేసుకున్నాను. ఇప్పుడు నిరామయంలో చేరేంత డబ్బు లేదు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో నిలువెల్లా గాయాలుకాగా, రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహంలోంచి బయటపడ్డాను. డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసి తీరా దింపింది. మహర్షి దయానందుని దయతో యజ్ఞ బ్రహ్మగా వీవైపీఎస్ (వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగా. సీఎం రేవంత్‌రెడ్డి నాకు సహాయం చేస్తానని ప్రకటించారు. ఆ తర్వాత నా వినతిపత్రం చెత్త బుట్ట పాలైందని తెలిసింది. బతికుండగా నన్ను ఏ నాయకుడూ సన్మానించలేదు. నా దయనీయ స్థితి కేంద్రప్రభుత్వం దృష్టికి చేరితే సరైన, ఖరీదైన వైద్యం అందితే ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడతానని ఆశాభావంతో ఉన్నా. నా పేరిట ఉన్న ఇంటి స్థలం వీవైపీఎసకు చెందుతుంది" అని నళిని పేర్కొన్నారు.



## అసైన్డ్ లెక్కలు పక్కాగా...

ఎంజాయ్‌మెంట్ సర్వేకు సన్నాహాలు..

సర్వే అనంతరం జీఐఎస్ మ్యాపింగ్

డిసెంబర్ 8లోగా ప్రక్రియ పూర్తి

చేయాలని సర్కారు ఆదేశం

రంగారెడ్డి జిల్లాలో 15 వేల ఎకరాల..

అసైన్డ్ భూములను చెరబట్టిన పెద్దలు

తాజా నిర్ణయంతో వారి గుండెల్లో రైళ్లు

మేకార్తి దినపత్రిక,హైదరాబాద్: భూమిలేని నిరుపేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం భూములను పంపిణీ చేస్తే.. కొందరు పెద్దలు వాటిని పేదల నుంచి కాజేసి చెరబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కొన్నేళ్లుగా



లక్షలాది మంది పేదలకు ప్రభుత్వం లక్షల ఎకరాలను దశలవారీగా పంపిణీ చేయగా.. ఇందులో చాలావరకు అన్యాక్రాంతమయ్యాయి. నోటరీలతోనే కొందరు పెద్దలు ఈ భూములను కొల్లగొట్టారు. వీటికి సంబంధించిన తాజా సమాచారం ప్రభుత్వం వద్ద ఇప్పటివరకు లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అసైన్డ్ భూముల లెక్కలు తేల్చాలని సర్కారు

## గ్రూప్-2 నియామక ప్రక్రియ వేగవంతం

మేకార్తి దినపత్రిక, హైదరాబాద్:

గ్రూప్–1 పరీక్ష న్యాయవివాదాలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రూప్–2 నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్ణయించింది. గ్రూప్–1 నియామకాలు పూర్తయిన తర్వాతే గ్రూప్–2, 3 నియామకాలు భర్తీ చేయాలని కమిషన్ భావించింది. అయితే,



ఇప్పుడు గ్రూప్–1 ఎంపిక జాప్యం కారణంగా ఇతర నియామకాలు ఆలస్యం

మేకార్తి దినపత్రిక PRGI NO: TGTEL/25/A2356
22- 09 -2025 సోమవారం

# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా

## తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

దసరా పండుగ సందర్భంగా చోరీల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మర పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని,దీనికి అనుగుణంగా జిల్లా ప్రజలు పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి

మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో



లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్పీ గారు తెలిపారు..

# స్వచ్ఛతపై చిత్రలేఖన పోటీలు




మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 21
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.

17 సెప్టెంబర్ 02 అక్టోబర్ జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్వచ్ఛత ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎంపీపీఎస్ శభాష్ గూడెం లో విద్యార్థులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు సౌజన్యంలో స్వచ్ఛతపై చిత్రలేఖన అనే అంశంపై పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాగుల రాంబాబు, ప్రధానోపాధ్యాయులు మరాఠి సంతోష్ స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా తీర్చిదిద్ది స్వచ్ఛ శభాష్ గూడెం గ్రామ పంచాయతీగా రూపొందించుటకు మా వంతు సహకారం ఉంటుందని తెలియ జేశారు.అదేవిధంగా గ్రామంలోని ప్రతి పౌరుడు స్వచ్ఛ గ్రామంగా తయారు చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు పత్తిపాక మోహన్‌బాబు,సోమారపు రేణుక, స్వప్న పాల్గొన్నారు.

# ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ హైదరాబాద్**

ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత ఎప్పుడు మీడియా ముందుకు వచ్చినా అదో సంచలనంగా మారుతుంది. ఎప్పుడు, ఎవరి మీద ఏ ఆరోపణలు చేస్తుందో అన్న భయం నాయకులను కలవర పెడుతోంది. సొంత పార్టీ, ప్రతిపక్ష పార్టీ అని తేడా లేకుండా.. తన మాటలతో రెచ్చిపోతుంది. ఆమె మాటల్లో నిజా నిజాలు పక్కన పెడితే.. కవిత చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా.. మరోసారి కవిత మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, ఎమ్మెల్యే హరీష్ రావు సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా తన మీద దాడి చేస్తున్నాయని కవిత ఆరోపించారు. అందరూ తననే.. టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమన్నారో తెలియదని, కానీ 42 శాతం బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకుంటే.. ముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఎమ్మెల్సీ పదవికి స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్‌ను కోరినట్లు పేర్కొన్నారు. రాజీనామాకు వారెందుకు ఆలస్యం చేస్తున్నారో తనకు తెలియదని తెలిపారు.

బీఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవి ఆనాడు వద్దనుకున్నాను.. ఇప్పుడు వద్దనుకుంటున్నానని కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలుంటే అంత మంచిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎవరైనా పార్టీ



పెట్టుకోవచ్చని తేల్చి చెప్పారు. ఎంతమంది జైబీసీ అంటే..అంత మంచిదని పేర్కొన్నారు. బీసీల కోసం అందరం కలసి కొట్లాడుదామని పిలుపునిచ్చారు. ఇష్యూ మీద మాట్లాడితే సమాధానం ఇస్తాను.. వ్యక్తిగతంగా విమర్శలు సరికావని అన్నారు. సొంత ఊరు ఆహ్వానం ఎప్పుడూ ప్రత్యేకమే అని.. చింతమడకలో బతుకమ్మ వేడుకలకు వెళ్ళటం వెనుక రాజకీయం ఏమీ లేదని చెప్పారు. గతేడాది రాజకీయంగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నాను. అందుకే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనలేదని వివరించారు. ఒకటి కాదు.. రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని సీఎం రేవంత్ అన్నారని గుర్తు చేశారు. బతుకమ్మ పేరుతో మహిళలకు చీరలు ఇవ్వాలి కానీ ఇందిరమ్మ పేరుతో మాత్రం ఇవ్వొద్దని కవిత డిమాండ్ చేశారు..

# శబరిమల మహా పాదయాత్ర

## 32రోజులు 40మంది 800కిలోమీటర్లు



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల రాజు గురుస్వామి దారిచూపగ శభరీ కొండ కు నడుస్తున్న దీక్ష స్వాములు

లోక కల్యాణము,సనాతన ధర్మ పరిరక్షణ ధ్యేయం..

సిద్దిపేట సెప్టెంబర్ 22( మైటీవీ సిద్దిపేట ఎడిటర్-మద్దుల బుచ్చి రాజం రెడ్డి)

32 రోజులు 40 మంది

800 కిలోమీటర్లు వర్షం చీకటి,ఎండ,ఈదురు గాలులు, పరిమిత ఆహారం, చెప్పులు లేని నడక, కంకర, తారు,మట్టి రోడ్లు, వేగంగా వెళ్లే వాహనాలు, అడుగు తీసి అడుగేస్తే వచ్చే అలసట,వయసు మీద పడ్డ వెనకడుగు వేయని మనసు,గుండెల్లో కొలువైన దేవుడిని చూడాలన్న తపన, సూదుర ప్రాంతం అయినా లెక్కచేయకుండా గురుస్వామి వెంట నడుస్తున్న శిష్యులు,ఎవరిని ఎప్పుడు పలుకరించిన స్వామియే శరణం అయ్యప్ప అనే మాట తప్పు మరొక మాట వినిపించడం లేదు... 1400 కిలోమీటర్లు మొత్తం కాలినడకన వారు చెప్పులు వేసుకోకుండా నడవాలి.. హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామీ వారిని తనివి తీరా దర్శించుకోవాలి.లోక కళ్యాణ ము రెండే లక్ష్యాలు.. తెలంగాణలో ఉన్న దక్షిణ కాశీకి నెలవైన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా లోని ముస్తాబాద్ లో కొలువువై ఉన్న శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప దేవాలయం నుంచి శాంతి స్వరుపులు శ్రీ రాజు గురుస్వామితో ఇద్దరు సేవకులతో కలిసి 40 మంది అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమల కొండకు మహా పాదయాత్ర చేస్తున్నారు.

2025 ఆగష్టు 20 న బుధవారం సాయంత్రం ఆలయంలో అయ్యప్ప దీక్ష స్వాములు ప్రత్యేక పూజలు చేసి శబరిమల కు మహా పాదయాత్ర మొదలు పెట్టారు..ఇప్పటి వరకు 800 కిలోమీటర్లు నడిశారు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్టాలు దాటి తమిళనాడులో ప్రవేశించారు.. 32 రోజులు గడిసి పోయాయి... మరో 20 రోజుల్లో శభరీ కొండ కు వెళ్లి హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొనున్నారు..

మహా పాదయాత్రలో పాల్గొన్న వారు.. నడుస్తున్న వారు వీరే

1 నారాయణ గురు స్వామి, సిద్దిపేట
2 డాకూరి నాగరాజ్ స్వామి
3 చీటి జితేందర్ రావు,అధ్యక్షులు
4 నర్సింగరావు,గురుస్వామి.
5 సత్యము గురుస్వామి,దుబ్బాక.
6 జనగామ శరత్ రావు, మాజీ ఎంపీపీ.
7 దావతి పండరి,పోతుగల్
8 మెరుగు అంజాగౌడ్, నామపూర్
9 కాల్వ బాలాజీ, ముస్తాబాద్
10 వెంకన్న జుకంటి,సిద్దిపేట.
11 సడిమేల ఎల్లం, మోత్రయిపల్లి
12 మాదవనేని ఆనంద రావు, అచ్చుమాయిపల్లి
13 నారాయణస్వామి,ఎల్లారెడ్డిపేట్
14 రాచమడుగు వెంకన్న,ముస్తాబాద్
15 జుకంటి వెంకట కిషన్.
16 అరుట్ల మహేష్ రెడ్డి.
17 ఉప్పల కృష్ణ.
18 చీటి వేణురావు.
19 పులి నర్సింలు.
20 కృష్ణమూర్తి.
21 అన్నమయ్య శ్రీను.
22 కదిరే స్వామిగౌడ్.
23 జింక తిరుపతి,మద్దికుంట
24 తిరుపతిరావు,అల్వాల్ సికింద్రాబాద్.
25 పుట్ట మల్లేశం,పోతుగల్
26 రాజు,హైదరాబాద్
27 బొప్ప వెంకటరమణ,గూడెం
28 ఎర్రుల రాజు,ఎల్లారెడ్డిపేట
29 కంపెల్లి శ్రీనివాస్(కన్నె స్వామీ)చిన్న చికోడ్.
30 రామచంద్రం,ఇలంతకుంట
31 రమేష్ రెడ్డి.
32 ఈరని రాజు ,మద్దికుంట
33. వంశీకృష్ణ (కన్నె స్వామి) చిన్న బోనాల
34. మెంట్ల రాజిరెడ్డి (డీసీఎం డ్రైవర్). నామాపూర్
35. పుట్ట దేవరాజ్
36. లింగాల జనార్ధన్ రెడ్డి
37. రాఘవేంద్ర నాయుడు(బస్ డ్రైవర్)
38. శాంతి స్వరూపులు రాజు గురు స్వామి,ముస్తాబాద్ అయ్యప్ప దేవాలయం పాదయాత్ర సారధి
39. దేవయ్య- సేవకులు
40. దొనకుల కరుణాకర్- సేవకులు

# ఉపాధ్యాయుడా లేక రౌడీషీటరా

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.**

గజ్వేల్ మండల కేంద్రంలోని మహతి హైస్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిపై అక్కడ విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడు ఆంజనేయులు విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమని, ఆ ఉపాధ్యాయుడిపై కేసు నమోదు చేయాలని యాజమాన్యంపై పది లక్షల పెనాల్టీ వేయాలని యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి గుడికందుల రవి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని మహతి హైస్కూల్ లో ఆంజనేయులు అనే ఉపాధ్యాయుడు ఒక 6వ తరగతి విద్యార్థిని పై విచక్షణ రహితంగా దాడి చేసి తీవ్రంగా కొట్టారు. చదువు చెప్పాల్సిన గురువు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన ఒక ఉన్నతమైన వృత్తిలో ఉండి ఒక ఉపాధ్యాయుడు ఇలా చేయి చేసుకోవడం చూస్తుంటే ఉపాధ్యాయుడా లేక రౌడీ షీటరా అని అనుమానం వస్తుంది.చదువు కోసం ఉపాధ్యాయులు దండించడం తప్పు కాదు, కానీ దాడి చేయడం తప్పు. ఈ ఘటనకు సంబంధించిన విషయం బయటపడగానే స్కూల్ యాజమాన్యం తొందరగా స్పందించి – “సంబంధిత ఉపాధ్యాయుడిని విదుల నుంచి తప్పించాం” అంటూ ప్రకటన విడుదల చేసింది. అయితే ఆ ప్రకటనతో సమస్య తీరదని అన్నారు. “కేవలం తొలగింపే సరిపోదు... ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేయాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

చట్టపరమైన కోణం చిన్నారులపై శారీరక శిక్షలు పూర్తిగా నిషేధం. రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ -2009 ప్రకారం, ఎటువంటి పరిస్థితుల్లోనూ విద్యార్థులపై శారీరక శిక్షలు అనుమతించబడవు. ఇలాంటి చర్యలకు 323 (కాయానికి హాని చేయడం), 324 (శారీరక హింస), 506 (భయపెట్టడం) వంటి సెక్షన్లు వర్తించే అవకాశం ఉంది కాబట్టి ఆ ఉపాధ్యాయునిపై కేసు నమోదు చేసే వరకు ఊరుకోము, జిల్లా కలెక్టర్, డీఈవోలు ఈ ఘటనపై స్పందించి కేసు నమోదు చేసి ఆ ఉ



పాధ్యాయుడి పైన చర్యలకు ఆదేశించాలన్నారు. అలాగే ఇటువంటి ఉపాధ్యాయులను నియంత్రించాల్సిన పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి 10 లక్షల రూపాయల పెనాల్టీ వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పాఠశాల ముందు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు చేర్యాల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 21
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్.

సంగారెడ్డి జిల్లాలో %ూ+ఖీ% ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి అండర్ 17 బాలికల హ్యాండ్ బాల్ సెలక్షన్స్ లో చేర్యాల గర్ల్స్ హైస్కూల్ కు చెందిన యాట అర్చన పదవ తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్ 17 బాలికల హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. వచ్చే నెలలో మహబూబ్నగర్ జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొననుంది. గతంలో కూడా యాట అర్చన సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని (400, 600 )మీటర్స్ లో అనేక సార్లు మెడల్స్ సాధించి హనుమకొండ మరియు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడం జరిగింది. గత సంవత్సరం నిర్వయించిన సీ.ఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలలో కూడా అర్చన పాల్గొనడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్య కుమారి తెలిపారు. ఈ సందర్భంగా క్రీడలలో రానిస్తున్న అర్చనను,శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు



రామేశ్వర్ రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం ముందుండి పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడు, 1952లో ఆసిఫాబాదు నుంచి ఎన్నికై హైదరాబాదు 1956 వరకు, ఆంధ్రప్రదేశ్ 1956 నుండి ఎన్నికై 1971 వరకు శాసనసభ్యునిగా కొనసాగినాడు. నిఖార్సయిన తెలంగాణ వాది. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త. తొలి1969 %ꢂ% మలిదశ 1996 తెలంగాణ ఉద్యమాలలో పాల్గొనడమే కాక 2001 లో టిఆర్ఎస్ పార్టీకి ఆఫీస్ తన ఇల్లు జలదృశ్యం నే ఇచ్చిన మహోన్నతుడు.. కానీ తెలంగాణ రాక ముందే 2012 లో ఈ రోజు మరణించాడు రాష్ట్ర చేనేత సహకార రంగానికి కూడా కృషిచేశాడు

నేడు “బాపూజీ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తున్నాను పితృదేవుల పండుగ, పెద్దల అమావాస్య శుభాకాంక్షలు



PRGI NO: TGTEL/25/A2356
మేకార్తి దినపత్రిక
22- 09 -2025 సోమవారం
WWW.MEKARTIDINAPATRIKA.COM

# జాతీయం

## శబరిమల చేరుకున్న ద్వారపాలక విగ్రహ తాపడాలు



తిరువనంతపురం: స్వామి అయ్యప్ప కొలువుదీరిన శబరిమల ద్వారపాలక విగ్రహ తాపడాలు చెన్నై నుంచి మరమ్మతు అనంతరం తిరిగి అయ్యప్ప సన్నిధికి ఆదివారంనాడు చేరుకున్నాయి. ఈ విషయాన్ని ట్రావెన్‌కోర్ దేవస్వాం బోర్డు వెల్లడించింది. ద్వారపాలక విగ్రహాల బంగారు తాపడం బరువు తగ్గడాన్ని కేరళ హైకోర్టు ఇటీవల తీవ్రంగా పరిగణించడం, విజిలెన్స్ కమిటీ దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

విగ్రహ తాపడాలు మరమ్మతు అనంతరం తిరిగి సన్నిధానం చేరుకున్నాయని, సంబంధిత తాంత్రి పూజాదికాలు నిర్వహించిన అనంతరం విగ్రహాలకు వాటిని అమర్చడం జరుగుతుందని టీడీబీ అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని హైకోర్టు త్వరలోనే తెలియజేస్తామని చెప్పారు.

శబరిమలలో గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను 2019లో మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఆ సమయంలో వాటి బరువు 42.8 కిలోలు ఉన్నట్టు రికార్డుల్లో ఉంది. అయితే, ఆ తాపడాలను తిరిగి బిగించినప్పుడు వాటి బరువు 38.258 గ్రాములుగా ఉంది. ఈ వ్యవహారంలో అనేక లోపాలున్నట్టు గుర్తించిన హైకోర్టు దీనిపై విజిలెన్స్ కమిటీ దర్యాప్తునకు ఆదేశించింది. విజిలెన్స్, యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) దీనిపై ప్రాథమిక విచారణ ప్రారంభించింది.

## విజయం భారత్‌దే



న్యూఢిల్లీ: హెచ్-1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సూటిగా స్పందించారు. 'మన ప్రతిభను చూసి కొందరు భయపడుతున్నట్టుంది' అని వ్యాఖ్యానించారు. ఏదిఏమైనా భారత్ విజేతగా నిలుస్తుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియో పోస్ట్ చేశారు.

మొదటి త్రైమాసికంలో భారత్ వృద్ధి రేటు 7.8గా ఉందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఆర్థికవేత్తల అంచనాలను మించి ఇండియా వృద్ధి అప్రతిహతంగా సాగుతోందన్నారు. ఏదిఏమైనా భారత్ విజేతగా నిలవడం ఖాయమన్నారు. భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచం గుర్తించిందని, పలు దేశాలు మనతో స్వేచ్ఛా వాణిజ్యానికి ముందుకొస్తున్నాయని చెప్పారు. వాణిజ్యం పెంచుకుని, భారత్‌తో సంబంధాలు మెరుగుపరచుకోవాలని ఆయా దేశాలు కోరుకుంటున్నాయని అన్నారు. కొందరు మన ప్రతిభను చూసి కొంచెం భయపడుతున్నారని, దానికి కూడా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఛలోక్తి విసిరారు.

కాగా, భారత్-అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఒప్పందం చర్చలను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు పీయూష్ గోయెల్ ఈనెల 22న అమెరికా వెళు_న్నారు. దీనిపై అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ టీమ్ ఈనెల 16న ఢిల్లీలో చర్చలు జరిపింది. ఈ క్రమంలో పీయూష్ గోయల్ అమెరికా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## కబడ్డీ మ్యాచ్ సందర్భంగా తీవ్ర విషాదం



కబడ్డీ మ్యాచ్ సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ కారణంగా ముగ్గురు చనిపోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. ఆదివారం ఉదయం కొండగావ్ ప్రాంతంలోని రవస్వాహీ గ్రామంలో కబడ్డీ మ్యాచ్ జరుగుతూ ఉంది. కొంతమంది మ్యాచ్ జరుగుతున్న ప్రాంతంలో టెంట్‌లో కూర్చున్నారు. ఎంతో ఆసక్తిగా మ్యాచ్ చూస్తూ ఉన్నారు.

ఇలాంటి సమయంలో టెంట్ కోసం భూమిలో పాతిన ఇనుప రాడ్డులో కరెంట్ పాస్ అయింది. ఈ విషయం తెలియని ఓ వ్యక్తి రాడ్డుపై చెయ్యి వేశాడు. అతడికి షాక్ కొట్టింది. అతడితో పాటు అతడ్ని పట్టుకున్న మరో ఐదుగురికి కూడా కరెంట్ షాక్ కొట్టింది. అందరూ అక్కడే కుప్పకూలిపోయారు. మ్యాచ్ ఆగిపోయింది. స్థానికులు బాధితులను హుటాహుటిన దగ్గరలోని విశ్రమ్‌పురి ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు ముగ్గురు అప్పటికే చనిపోయినట్లు ధ్రువీకరించారు.

ప్రాణాలతో బయటపడ్డ మరో ముగ్గురికి చికిత్స అందించారు. వీరిలో తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం మరో ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు విశ్రమ్‌పురి ఆస్పత్రికి వెళ్లారు. చనిపోయిన వారిని సతీష్ నేతమ్, శ్యామలా నేతమ్, సునీల్ శోరీలుగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ముగ్గురి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి



న్యూఢిల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ (%ఝీతీవఅఏతీ వీశీఎఱ%) దేశ ప్రజలకు దేవీనవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవం ప్రారంభమవుతోందని, పేద మధ్య తరగతి వర్గాలకు ఇది డబుల్ బొనంజా అని అభివర్ణించారు. జీఎస్టీతో వన్ నేషన్-వన్ ట్యాక్స్ కలలు సాకరమయ్యాయని అన్నారు. జీఎస్టీ మార్పులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు జీఎస్టీ మార్పులు సహకరిస్తాయని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో దేశంలో రకరకాల పన్నులతో ప్రజల్లో గందరగోళం ఉండేదని, జీఎస్టీ ఆ గందరగోళం నుంచి బయటపడేసిందని చెప్పారు. రేపట్నించి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గనున్నాయని, కొత్త జీఎస్టీ వల్ల ఉత్పత్తిదారులు, వినియోగదారలకు ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. 12 శాతం పన్ను ఉన్న 99 శాతం వస్తువులు 5 శాతం పన్నులోకి వచ్చాయని, పేదలు వాడే అనేక వస్తువులపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందని చెప్పారు.

సంస్కరణలతో పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుందని, అదే విధంగా దేశ ప్రజల పొదుపు కూడా పెరుగుతుందని మోదీ చెప్పారు. అన్ని రాష్ట్రాలతో చర్చించిన తర్వాతే ఇంత పెద్ద సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. దేశంలో కొత్త మధ్యతరగతి వర్గం పెరుగుతోందని, వారికి ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందని చెప్పారు. పర్యాటక రంగానికి జీఎస్టీ సంస్కరణలు ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. హెూటల్స్ సేవలపైనా జీఎస్టీ తగ్గించామని తెలిపారు. సంస్కరణలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిస్తాయని చెప్పారు. జీఎస్టీ తగ్గింపులతో ఎంఎస్ఎంఈలు లాభపడతాయన్నారు.

మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి

ప్రధాని మంత్రి ఈ సందర్భంగా మరోసారి మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశం సమృద్ధిగా ఉండాలంటే దేశీయ ఉత్పత్తులే వాడాలని సూచించారు. మన ఉత్పత్తుల నాణ్యత దేశ గౌరవాన్ని మరింత పెంచుతోందని, నాగరిక్ దేవోభవన అనే మంత్రంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు.

## దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్




గమనం,న్యూఢిల్లీ: బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ చేపట్టేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది. ఇందుకోసం సెప్టెంబర్ 30వ తేదీలోగా సన్నద్ధం కావాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఈసీ ఆదేశాలిచ్చింది. ఓటర్ లిస్ట్ క్లీనప్ ఎక్సర్‌సైజ్‌ను అక్టోబర్-నవంబర్ నాటికి ప్రారంభించనున్నట్టు సంకేతాలిచ్చింది.

ఈసీ వర్గాల సమాచారం ప్రకారం, రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ అధికారులతో (%జజూూం%) న్యూఢిల్లీలో ఈసీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాబోయే 10-15 రోజుల్లో ఎస్ఐఆర్ రోల్‌అవుట్‌కు సిద్ధంగా ఉండాలని ఈసీ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఆదేశాలిచ్చారు. లాంఛనంగా సెప్టెంబర్ 30వ తేదీని చివరితేదీగా నిర్ణయించారు. చివరిసారిగా నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ లిస్ట్‌ను సిద్ధంగా ఉంచాలని ఈసీ ఆదేశాలిచ్చింది. గత ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలను పలు రాష్ట్రాల సీఈఓలు ఇప్పటికే తమ వెబ్‌సైట్‌లో ఉంచారు. న్యూఢిల్లీలో చివరిసారిగా 2008లో ఎస్ఐఆర్ నిర్వహించారు. ఉత్తరాఖండ్‌లో 2006లో చివరిసారిగా ఎస్ఐఆర్ నిర్వహించారు. చాలా రాష్ట్రాల్లో చివరిసారి ఎస్ఐఆర్ 2002-2004 మధ్య జరిగింది.

బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించనున్నట్టు ఈసీ ఇటీవల ప్రకటించింది. 2026లో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. పుట్టినస్థలం రికార్డులను పరిశీలించి అక్రమ విదేశీ వలసదారులను జాబితా నుంచి తప్పించడం ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

## త్వరలో 11,12 తరగతుల్లో నైపుణ్య అధికారిత విద్య



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: భారత విద్యావ్యవస్థలో మరిన్ని మంచి మార్పులు త్వరలో రాబోతున్నాయి. దండగమారి చదువులంటూ వస్తున్న విమర్శల్ని, ఉద్యోగాలకు తగిన నైపుణ్యం కల్గిన అభ్యర్థులు దొరకడంలేదన్న అసంతృప్తుల్ని తిప్పికొట్టేలా నిర్మాణాత్మక చర్యలు జరుగబోతున్నాయి. త్వరలో 11-12వ తరగతుల పాఠ్యాంశాల్లో నైపుణ్య ఆధారిత (స్కిల్-బేస్డ్) లెర్నింగ్‌ను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. ఈ కొత్త విద్యా విధానం ద్వారా విద్యార్థులకు.. ఉద్యోగాలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందించాలని, దేశ వృద్ధికి దోహదపడే మానవ వనరులను సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ ప్రణాళిక ప్రకారం, రాష్ట్రీయ విద్యా భవన్ ద్వారా 11వ, 12వ తరగతుల సిలబస్‌లో స్కిల్ ఆధారిత మాడ్యూల్స్‌ను చేర్చనున్నారు. ఇందులో ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, హెల్త్‌కేర్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి ఆధునిక రంగాల్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తారు. 'విద్యార్థులు పుస్తకాలతో మాత్రమే పరిమితం కాకుండా, రియల్-వరల్డ్ స్కిల్స్‌తో సిద్ధమవ్వాలి.. ఇది భారత్‌ను గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చుతుంది' అని కేంద్ర విద్యా, నైపుణ్య అభివృద్ధి, వ్యవస్థాపకత శాఖల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు.

ఈ చర్య భారత్‌లో 50శాతం కంటే ఎక్కువ మంది యువతకు ఉద్యోగాలు అందించడం, స్కిల్ ఇండియా మిషన్‌కు అనుగుణంగా పనిచేయడం వంటి లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుందని అధికారులు అంటున్నారు. 2026-27 అకడమిక్ ఇయర్ నుంచి ఈ మార్పులు అమలులోకి వస్తాయని, రాష్ట్రాలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం ద్వారా విద్యా వ్యవస్థను మరింత ప్రయోజనకరంగా, ఉద్యోగోద్యోగికరంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది.

## డిప్యూటీ సీఎం ఖాతా హ్యాక్



మహారాష్ట్ర నుంచి ఓ షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఖాతా ఈరోజు ఉదయం హ్యాక్ అయ్యింది. ఆ క్రమంలో హ్యాకర్లు ఈ ఖాతా నుంచి పాకిస్తాన్, టర్కీ జెండాలతో కూడిన చిత్రాలను పోస్ట్ చేసి సంచలనం సృష్టించారు. ఈ పోస్ట్‌లు చూసిన నెటిజన్లు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు.

ఇవి చూసిన మరికొంత మంది ఒక్కసారిగా చర్చించడం మొదలుపెట్టారు. డిప్యూటీ సీఎం ఖాతా హ్యాక్ కావడం, అది కూడా ఇతర దేశాల జెండాలను పోస్ట్ చేయడం అనేక మందిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ పోస్ట్‌లు కొద్ది సేపట్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఖాతా తిరిగి స్వాధీనం

ఈ హ్యాకింగ్ సమాచారం అందుకున్న కొద్ది సేపటికే, షిండే టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. అనధికారికంగా పోస్ట్ చేసిన అన్ని పోస్ట్‌లను తొలగించింది. షిండే ఖాతాను సురక్షితంగా తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు ఆ ఖాతా మళ్లీ సాధారణ స్థితిలో కొనసాగుతోంది. టెక్నికల్ బృందం ఈ ఘటనపై దృష్టి సారించి, మరిన్ని భద్రతా చర్యలు తీసుకుంటోంది.

పెరుగుతున్న ముప్పు

ఈ ఘటన దేశంలో సైబర్ నేరాలు ఎంత వేగంగా పెరుగుతున్నాయో స్పష్టం చేస్తోంది. డిజిటల్ లావాదేవీల పెరుగుదల, ఇంటర్నెట్ వినియోగం పెరగడం, ఏఐ వాడకం, సైబర్ దాడులకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ దాడుల వల్ల ప్రతి ఏటా దేశం భారీగా నష్టపోతుంది. హ్యాకర్లు ఇలాంటి దాడులతో గందరగోళం సృష్టించడమే కాక, సమాజంలో భయాందోళనలను కూడా సృష్టిస్తున్నారు.

ప్రభుత్వం చర్యలు

ప్రభుత్వం సైబర్ నేరాలను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. సైబర్ సెక్యూరిటీ విభాగాలను సైతం బలోపేతం చేస్తోంది. కొత్త టెక్నాలజీలను ఉపయోగిస్తూ హ్యాకింగ్‌ను నిరోధించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ ప్రజల్లో సైబర్ సెక్యూరిటీపై అవగాహన పెంచడం చాలా ముఖ్యం. సోషల్ మీడియా ఖాతాలను సురక్షితంగా ఉంచడానికి బలమైన పాస్‌వర్డ్‌లు, టూ-ఫాక్టర్ ఆథంటికేషన్ వంటి భద్రతా చర్యలను అనుసరించాలని టెక్ వర్గాలు సూచిస్తున్నాయి.

# అంతర్జాతీయం

## ట్రంప్‌కు షాకిచ్చిన తాలిబన్లు



ఇంటర్నెట్ డెస్క్: బాగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగిచ్చేయాలంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తాలిబన్లు గట్టిగా బదులిచ్చారు. అఫ్ఘాన్ భూభాగంలో అంగుళం కూడా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. రాజధాని కాబుల్‌కు ఉత్తరాన బాగ్రామ్ వాయుసేన స్థావరం ఉంది. యావత్ దేశంలో ఇదే అతిపెద్ద వాయుసేన స్థావరం. అమెరికా మిలిటరీ దాదాపు 20 ఏళ్ల పాటు ఇక్కడి నుంచే తన కార్యకలాపాలు నిర్వహించింది. అఫ్ఘానిస్థాన్ తాలిబన్‌ల వశమయ్యాక అమెరికా సేనలు బాగ్రామ్ విడిచిపెట్టి స్వదేశానికి పయనమయ్యాయి.

ట్రంప్ కామెంట్స్‌పై ఇటీవల అఫ్ఘానిస్థాన్ రక్షణ శాఖ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఫసీహుద్దీన్ ఫిత్రత్ స్పందించారు. ఏదోక రాజకీయ డీల్ ద్వారా ఈ స్థావరాన్ని కొందరు మళ్లీ దక్కించుకోవాలని చూస్తున్నట్టు తెలిపారు. చర్చలు కూడా జరుపుతున్నామని వాళ్లు చెప్పుకుంటున్నట్టు తెలిపారు. అయితే, అఫ్ఘాన్ భూభాగానికి చెందిన ఒక అంగుళం నేలపైనా ఎలాంటి డీల్ కుదరదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం కూడా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమ స్వాతంత్ర్యానికి, ప్రాదేశిక సమగ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తామని పేర్కొంది.

బాగ్రామ్ స్థావరాన్ని అమెరికా వదులుకున్నందుకు ట్రంప్ చాలా కాలంగా బైడెన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. చైనాకు సమీపంలో ఉన్న ఈ వాయుసేన స్థావరాన్ని కోల్పోవడం అమెరికాకు నష్టమని అన్నారు. ఇక గురువారం బ్రిటన్ పర్యటన సందర్భంగా ట్రంప్ బాగ్రామ్ ఎయిర్ బేస్ అంశాన్ని ప్రస్తావించారు. ఈ బేస్‌ను నిర్మించిన అమెరికాకు మళ్లీ దాన్ని తిరిగి అప్పగించాలని అన్నారు. 2021లో అఫ్ఘానిస్థాన్ తాలిబాన్‌ల హస్తగతమైన నేపథ్యంలో అమెరికా సేనలు బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను వీడాయి. అమెరికా హయాంలో ఈ వైమానిక స్థావరం అనేక ప్రత్యేకతలను సొంతం చేసుకుంది. 2010లో అఫ్ఘానిస్థాన్‌పై అమెరికా పట్టు ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు ఈ స్థావరంలో చిన్న టౌన్ వలె సకల సౌకర్యాలను ఏర్పాటు చేశారు. బర్గర్ కింగ్స్ కూడా ఇక్కడ ఓ స్టాల్‌ను తెరిచింది.

## ప్రత్యేక దేశంగా పాలస్తీనా గుర్తించి యుకే, కేనడా దేశాలు



లండన్: చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా ఆదివారం నాడు అధికారికంగా గుర్తించాయి. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ యూకే, కెనడా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

మధ్యప్రాశ్చంలో సుస్థిర శాంతి నెలకొనేందుకు ద్విదేశ విధానానికి ఒట్టావా మద్దతిస్తోందని కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతిభద్రతలకు 'సార్వభౌమాధికార, ప్రజాస్వామ్య, సుస్థిర పాలస్తీనా' ఏర్పాటు కీలకమని పేర్కొంది.


హమాస్, ఇజ్రాయెల్‌పై విమర్శలు

హమాస్, టెల్ అవివ్‌పై కెనడా పీఎం కార్యాలయం విమర్శలు గుప్పించింది. ఇజ్రాయెల్‌లో హమాస్ భయోత్పాతం సృష్టిస్తే, గాజా ప్రజల 'అణచివేత'కు ఇజ్రాయెల్ పాల్పడిందని పేర్కొంది. అక్టోబర్ 7 దాడిలో బందీలుగా పట్టుకున్న వారిని విడుదల చేయాలని హమాస్‌కు విజ్ఞప్తి చేసింది. పాలస్తీనా స్థాపనను నిరోధించేందుకు టెల్ అవివ్ ఒక పద్ధతి ప్రకారం పనిచేస్తూ వచ్చిందని విమర్శించింది. గాజాలో వేలాది మంది పౌరులను హతమార్చి, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని తప్పుపట్టింది. ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో నిర్దేశించిన ప్రాథమిక మానవ హక్కులు, కెనడా దశాబ్దాలుగా అనుసరిస్తున్న నిలకడైన విధానానికి అనుగుణంగా పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు ప్రకటించింది.

శాంతి దిశగా..

పాలస్తీనా, ఇజ్రాయెల్‌లో శాంతి నెలకొంటుందనే ఆశాభావంతో పాలస్థీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్యప్రాశ్చంలో శాంతి నెలకొనేందుకు ద్విదేశ విధానం అవసరమని తెలిపారు. ద్విదేశ విధానంతో ఇజ్రాయెల్ సురక్షితంగా ఉండటంతోపాటు సుస్థిర పాలస్తీనా సాధ్యమని అన్నారు.

## కాశ్మీర్‌పై పాత పాటే



లండన్: పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ (%వాష్ట్రవఝఓ రాష్ట్రుతీఅట%) మరోసారి కశ్మీర్ (%ఖుంష్ట్రఎఅతీ%) అంశంపై విషం కక్కారు. కశ్మీర్ సమస్య పరిష్కారమైతేనే భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి వస్తాయని అన్నారు. కశ్మీర్ సమస్యను గాజాలో పరిస్థితితో పోల్చే ప్రయత్నం చేశారు. లండన్‌లో ఓవర్సీస్ పాకిస్థాన్ కమ్యూనిటీని ఉద్దేశించి షెహబాజ్ మాట్లాడుతూ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇరుప్రాంతాల్లో శాంతి స్థాపనకు భారత్ చొరవ చూపాల్సి ఉంటుందని అన్నారు.

'భారత్, పాక్ ఇరుగుపొరుగు దేశాలు. కలిసి మెలిసి జీవనం సాగించాల్సి ఉంటుంది. అయితే కశ్మీర్ అంశం పరిష్కారమయ్యేంత వరకూ ఇరుదేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యం కాదు. కశ్మీర్ ప్రజల రక్తం వృథా కారాదు' అని షెహబాజ్ అన్నారు. కశ్మీర్ అంశం పరిష్కారం కాకుండా ఇరుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పవచ్చని ఎవరైనా నమ్మితే వాళ్లు 'ఫూల్స్ ప్యారడైజ్'లో విహరిస్తున్నట్టేనని పేర్కొన్నారు.

నాలుగు యుద్ధాలు చేశాం..

కశ్మీర్ సమస్యపై నాలుగు యుద్ధాలు చేశామని, ఇందుకోసం లక్షలాది డాలర్లు ధారపోసామని, ఆ నిధులను పాకిస్థాన్ ప్రజల అభివృద్ధి, అభ్యున్నతికి ఉపయోగించి ఉండొచ్చని వ్యాఖ్యానించారు. పొరుగుదేశానికి సహకరించడానికి బదులు పోరాట వైఖరినే ఇండియా ప్రదర్శిస్తోందని తప్పుపట్టారు. 'ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సింది మనమే. మనం శాంతిగా జీవనం సాగించాలా, పోరాటం కొనసాగించాలా?. అయితే పరస్పర ప్రేమ, పరస్పర గౌరవంతో జీవించాలన్నదే మన అభిమతం' అని షెహబాజ్ అన్నారు.

కశ్మీర్ అంశంపై మాట్లాడుతూనే గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని షెహబాజ్ ప్రస్తావించారు. 'గాజాలో 64,000 మంది ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. వారికి ఆహారం, నిత్యావసరాలు నిలిచిపోయాయి. కనీసం బతుకుతెరువు కోసం సంపాదించుకునే వీలు కూడా వారికి లేదు' అని అన్నారు.

మేకార్తి దినపత్రిక
22- 09 - 2025 సోమవారం

# సిద్ధిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఏర్పాటు కు సహకరించాలి

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 21
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్.

ఉదయం/పగలు వేళలల్లో పేపర్లు, ఖాళీ సంచులు, పూల మొక్కలు, తదితర వస్తువులను విక్రయించే వారిపై నిఘా పెట్టాలి.
రాత్రివేళ అనుమానంగా కాలనీలో సంచరించేవారి గురించి పోలీసులకు వెంటనే సమాచారంఅందించాలి. శివారు కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెతికినట్లు కనిపిస్తే అప్రమత్తం కావాలి.
విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. ఇరుగు పొరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం మంచిదని సూచించారు.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకుని వచ్చేలా చూసుకోవా లన్నారు. పక్కింటి వారిద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవటం మంచిదన్నారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళినప్పుడు ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని, ఏమరుపాటుగా ఉండవద్దని హెచ్చరించారు.
.ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటవే మంచిదన్నారు.వాటిని బ్యాంక్ లాకర్లో పెట్టుకోవాలన్నారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడంమంచిదన్నారు.
.పోలీస్శాఖ వారికి కొత్తవారి కదలికలపై, దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు.
ప్రత్యేకంగా చుట్టు పక్కల వారి సెల్ఫోన్ నంబర్లు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు సమీప పోలీస్సే ట్షన్లను సంప్రదించాలని తెలిపారు. రాత్రి సమయంలో బీట్, మరియు పెట్రోలింగ్ గస్తి ముమ్మరం చేయబడును, బయటికేల్లేటప్పుడు తాళలను ఒకటికి రెండు సార్లు సరిచూసుకోండి. కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని



తెలిపారు.
తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ /పెట్రోలింగ్ కానిస్టేబుల్ ల నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.
గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.
బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం.
సైబర్ నేరాల్లో మీరు డబ్బులు పోగొట్టుకున్నారా వెంటనే లేదా, 24 గంటల లోపు ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ సైబర్ నేరం జరగగానే తక్షణమే ఫోన్ చేయవలసిన నెంబర్లు జాతీయ హెల్ప్ లైన్ నం. 1930, 112, 100. లో పిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు అత్యవసర సమయంలో డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు.

# భారతదేశానికి గోల్డెన్ ఛాన్స్

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన కొత్త ఆదేశం ప్రకారం, కంపెనీలు వీసాపై విదేశీ ఉద్యోగులను నియమిస్తే, ప్రతి సంవత్సరం వి100,000 88 లక్షలు) ఫీజు ప్రభుత్వానికి చెల్లించాలి.
ఇది ఒకసారి కాదుప్రతి సంవత్సరం.
దీని అర్థం ఏమిటంటే, ప్రస్తుతం పౌరులు కాని అనేకమంది భారతీయులు తిరిగి రావాల్సి రావచ్చు. కానీ దీని వెనక ఉన్న సిల్వర్ లైనింగ్:
టాప్ టాలెంట్ తిరిగి ఇండియాకు: లో అవకాశాలు తగ్గితే, భారత బిజినెస్ స్కూల్స్ లాంటి) కి మరియు టెక్ కంపెనీలు కి మెరుగైన అప్లికెంట్స్ వస్తారు. ్ర ఇన్వెస్ట్మెంట్స్ షిఫ్ట్: వచ్చే 5%–%7 ఏళ్లలో గ్లోబల్ కంపెనీలు ఇండియాలోనే ఆఫీసులు, టెక్ సెంటర్లు పెట్టే అవకాశం ఉంది. చైనా మాదిరి వృద్ధి: చైనా 20 ఏళ్లలో టెక్ దిగ్గజాల్ని నిర్మించుకున్నట్లు, భారత్ కూడా అదే మార్గంలో వెళ్ళే అవకాశం ఉ ంది.గమనించాల్సిన విషయం ఏమిటంటే వీసా దరఖాస్తులలో 71% భారతీయులే, చైనీస్ కేవలం 12% మాత్రమే.కాబట్టి, ఇది కొంతమందికి తాత్కాలిక ఇబ్బంది అయినా, దీర్ఘకాలంలో భారతానికి బంగారు అవకాశం కావచ్చు.
ఎన్నాళ్లుగానో భారత ప్రభుత్వం ప్రతిభను (టాలెంట్) నిలుపుకోవడంపై దృష్టి పెట్టలేకపోయింది. అందరూ అమెరికాకు వెళ్లిపోయారు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు



ట్రంప్ భారత్కు ప్రతిభను నిలుపుకోవడంలో సహాయపడుతున్నారు. భారతదేశాన్ని మళ్ళీ గొప్ప దేశం గా మార్చినందుకు అధ్యక్షుడు ట్రంప్కు మనం కృతజ్ఞతలు చెప్పాలి.మీరు ఏం అనుకుంటున్నారు? ఇది సవాలా? లేక అవకాశమా?

# ముస్తాబాద్ చేరుకున్న సండే ఆన్ సైకిల్



ముస్తాబాద్ సెప్టెంబరు

ఖేలో ఇన్ సైక్లింగ్ సెంటర్ సిద్దిపేట వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే సండే ఆన్సైకిల్ కార్యక్రమంలో భాగంగా వారి బృందం ముస్తాబాద్ను చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంస్థ శిక్షకుడు సంజీవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పిల్లలనుపెద్దలను సైకిల్ ఉపయోగించడంల వలన కలిగే ఆరోగ్య ఉపయో గాలని ప్రజల్లోకి అవగాహన కల్పించడం కోసం, వాతావరణ కాలుష్యాన్ని వ్యాప్తి చేయకుండా, ఇంధన వాహనాలను ఉపయోగించడంద్వారా జరిగే కాలుష్యా న్ని వివరిస్తూ సైకిల్ ఉపయోగించడం వలన వాతావరణ కాలుష్యాన్ని నివారిం చవచ్చ ని తెలుపుట కొరకు ప్రతి ఆదివారం వారి సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట కేంద్రం నుండి 40 నుంచి50 కిలోమీటర్లు ప్రయాణిస్తామని తద్వారా ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు

# చీకటిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మేకప్ దినపత్రిక సెప్టెంబర్ జనగామ

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ పండుగ వేడుకలను నిర్వహించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం. తొలి రోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకలకు ఎలాంటి ఏర్పాట్లు చేయని మున్సిపల్ అధికారులు. జనగామ పట్టణంలోని కొన్ని వార్డులలో చీకటిలోనే బతుకమ్మ ఆడుతున్న మహిళలు. గత 10 సంవత్సరాలుగా జనగామ బతుకమ్మ కుంటలో మున్సిపల్ అధికారులు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేవారు....
ఈ సంవత్సరం తూతూ మంత్రంగా ఏర్పాట్లు చేయడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బతుకమ్మ కుంటకు పోయే దారిలో లైట్లు ఏర్పాటు చేయకపోగా ఉన్న వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో బతుకమ్మలు పట్టుకొని మహిళలు చిమ్మ చీకటిలో అవస్థలు పడుతూ బతుకమ్మ కుంటకు చేరుకుని బతుకమ్మ ఆడుతున్నారు.

# తీరొక్క పూలతో ఊరంతా పండగ





**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.**

తెలంగాణ పుడమి ఒడిలో పురుడుపోసుకున్న పూలను పూజించే పండగే బతుకమ్మపండగ.ఈ పండగ ఆడబిడ్డల ఆత్మ గౌరవం,ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీక.ప్రకృతితో మమేకమై జరుగుపుకునే బతుకమ్మ పండగను చిన్నా పెద్దా తేడా లేకుండా ఆడుతూ పాడుతూ ఘనంగా జరుపుకుంటారు. బిరాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామం ఈ సమయంలో కోలాహలంగా కనిపిస్తుంది.21వ తేదీ నుంచి బతుకమ్మ సంబరాలు ప్రారంభం అవుతుంది.బతుకమ్మ పండగను ఆశ్వయుజ మాస శుద్ధ అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు.ఈ కాలంలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మను తయారు చేస్తారు.ముఖ్యంగా గునుగు,చామంతి,తంగేడు,ఎర్ర గన్నేరు,బంతి పూలను బతుకమ్మ తయారు చేయడంలో వాడతారు.బతుకమ్మ తయారు చేయడానికి గుమ్మడి ఆకులను పళ్లెంలో వేసి వాటిపై అందంగా పూలను పేరుస్తారు.చివరగా..మధ్యలో పసుపుతో తయారు చేసిన గౌరమ్మను ఉ ంచుతారు.గౌరమ్మను దేవతగా భావిస్తారు

# అసైన్డ్ లెక్కలు పక్కాగా...

(మొదటి పేజి తరువాయి)

నిర్ణయించింది. ఇందుకోసం ఎంజాయ్మెంట్(అనుభవదారు) సర్వే చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. సర్వే అనంతరం అసైన్డ్ భూములన్నింటికీ జీఐఎస్ (జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) మ్యాపింగ్ చేయాలని నిర్దేశించింది. ప్రక్రియనంతా డిసెంబరు 8లోగా పూర్తి చేయాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేసింది. అసైన్డ్ భూముల సర్వే కోసం రంగారెడ్డి జిల్లాలో 620 మందిని నియమించి.. వారికి శిక్షణ ఇస్తోంది. వారంతా క్షేత్రస్థాయికి వెళ్లి అసైన్డ్ లబ్ధిదారుల పూర్తి వివరాలు తెలుసుకోనున్నారు. అసైన్డ్ లబ్ధిదారులందరికీ భూదార్ కార్డులు జారీ చేసేందుకు ఈ పక్రియ చేపడుతున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. కానీ, పేదల నుంచి అసెన్డ్ భూములను కొల్లగొట్టిన వారి వివరాలు తేల్చేందుకే సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.
రూ.వేల కోట్ల భూములు అన్యాక్రాంతం..
హైదరాబాద్ నగర శివార్లలో వేల కోట్ల రూపాయల విలువైన వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. రంగారెడ్డి జిల్లాలో అధికారుల వద్ద ఉన్న లెక్కల ప్రకారం 1.35 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములను గతంలో వివిధ దశల్లో పేదలకు పంపిణీ చేశారు. ఇందులో 1.20 లక్షల ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అంచనా. సుమారు 15 వేల ఎకరాలు కనిపించడం లేదని అధికార వర్గాలు చెబుతున్నాయి. తాజాగా జరుగుతున్న ఎంజాయ్మెంట్ సర్వేలో వాస్తవ పరిస్థితి వెల్లడయ్యే అవకాశం ఉంది. వాస్తవానికి 2005–07 ప్రాంతంలో రంగారెడ్డి జిల్లాలో అసైన్డ్ భూములపై సర్వే జరిగింది. అప్పట్లో దాదాపు 7వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు అన్యాక్రాంతమైనట్లు గుర్తించిన అధికారులు.. కొన్నింటిని పీవోటీ కింద నోటీసులిచ్చి వెనక్కి తీసుకున్నారు. తరువాత మళ్లీ వీటి గురించి పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికీ నగర శివార్లలో వేలాది ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాయి. వీటి విలువ రూ.వేల కోట్లలోనే ఉంటుంది. బడా బడా వ్యక్తులు ఈ భూములను కొల్లగొట్టి వెంచర్లు వేసి అమ్మేశారు. కొన్ని ఇంజనీరింగ్



కాలేజీలు కూడా వందల ఎకరాల్లో అసైన్డ్ భూములను చెరబట్టాయన్న ఆరోపణలున్నాయి.
ఆక్రమణలపై సర్కారు నిర్ణయమేంటి?
పెద్ద ఎత్తున ఆక్రమణలకు గురైన అసైన్డ్ భూముల వివరాలు మరికొద్ది రోజుల్లో బయటకు వచ్చే అవకాశం ఉండడంతో.. వీటి విషయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. చట్ట ప్రకారమైతే.. చేతులు మారిన ఈ భూములను మళ్లీ అసైన్డ్ లబ్ధిదారులకే అప్పగించాలి. ప్రస్తుతం అనుభవిస్తున్న వారు పేదలైతే.. వారి పేరును రికార్డుల్లోకి ఎక్కించాలని గతంలో బీఆర్ఎస్ సర్కారు నిర్ణయించింది. కానీ, ఇది ఆచరణకు నోచుకోలేదు. ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటుందా? లేక వారి నుంచి కొంత రుసుము వసూలు చేసి క్రమబద్ధీకరిస్తుందా? అనేది తెలియాల్సి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. అసైన్డ్, పోడు భూములపై పేదలకు పూర్తి యాజమాన్య హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇపుడు అసైన్డ్ భూముల ఎంజాయ్మెంట్ సర్వే జరుగుతుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తుందా.. అనే చర్చ సాగుతోంది. పొరుగు రాష్ట్రాల్లో అసైన్డ్ లబ్ధిదారులకు కొన్నేళ్లు భూములు అనుభవించిన తరువాత పూర్తి హక్కులు కల్పిస్తున్నారు. ఇపుడు తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైనా కీలక నిర్ణయం తీసుకుంటుందా? అనే చర్చ జరుగుతోంది.

# కేఏ పాల్పై కేసు నమోదు

(మొదటి పేజి తరువాయి)

న్నాయి. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కార్యాలయంలో ఓ యువతి ఆగస్టు 28న అమెరికన్ కో–ఆర్డినేటర్గా ఉద్యోగంలో చేరింది. తాను నైట్ షిఫ్ట్లో ఉండగా కేఏ పాల్ తనను తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారని, వాట్సాప్లో అసభ్యకరమైన మెసేజ్లు పంపి వేధించారంటూ ఆమె షీటీమ్స్ను ఆశ్రయించింది. కేఏ పాల్ వద్ద ఉద్యోగం మానేసిన ఆమె తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను కూడా షీటీమ్స్కు సమర్పించింది. షీటీమ్స్ అధికారుల సూచనల మేరకు ఆ యువతి శనివారం రాత్రి పంజాగుట్ట పోలీసుస్టేషన్లో కేఏ పాల్పై ఫిర్యాదు చేసింది. తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు అందజేసింది. ఆ ఫిర్యాదు మేరకు కేఏ పాల్పై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు కేఏ పాల్ కార్యాలయానికి వెళ్లగా తాళం వేసి ఉంది. కేఏ పాల్ ఆచూకీ కోసం అక్కడున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని పోలీసులు ప్రశ్నించగా.. ఆయన అప్పుడప్పుడు కార్యాలయానికి వచ్చి వెళుతుంటారని చెప్పినట్టు సమాచారం. కేఏ పాల్ను ఫోన్లో సంప్రదించేందుకు ప్రయత్నించామని, ఆయన అందుబాటులో లేరని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri- ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com